క్లుప్తంగా

నేడు లంకెలకూరపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

ముప్పాళ్ళ: మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు ఈనెల 20వ తేదీన జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. సాయంత్రం 4గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పాల్గొంటారని, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

23న ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

క్రోసూరు: మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులపై ఈనెల 23న సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించబడుతుందని ఎంపీడీవో బి.మహేష్‌బాబు మంగళవారం తెలిపారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన రూ.4.5 కోట్లు పనులు, పంచాయతీరాజ్ పనులు రూ.3.5 కోట్లు తాలూకు సామాజిక తనిఖీలు నిర్వహించటం జరిగిందన్నారు. వాటిపై మండల స్థాయిలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ గంగవరపు జోసఫ్, ఏపీడీ పాత్తూరు వెంకటనారాయణ పాల్గొంటారని తెలిపారు.

కంకణాలపల్లిని సందర్శించిన పరిశీలకుడు

సత్తెనపల్లి: రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఓటర్ నమోదులో భాగంగా చేర్పులు, తొలగింపుల క్లయిమ్స్ ఏవిధంగా చేస్తున్నారనే దానిపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఎస్ఎస్ఆర్-2024 పరిశీలకుడు బి.శ్రీధర్ సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చేర్పులు, తొలగింపులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో బీఎల్ఎన్ రాజకుమారి, తహసీల్దార్ ఎస్.సురేష్, బీఎల్వోలు, ఉన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

పిడుగురాళ్ల: మండలంలోని జానపాడు గ్రామంలో ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండీ ప్రదీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఉన్నం నాగమల్లిఖార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పురస్కరించుకొని పేదలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ డైరెక్టర్ టి.వెంకటరావు, గడిపూడి మల్లిఖార్జునరావు, బుజ్జి పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పూజలు



రెంటచింతల: అన్నం పరబ్రహ్మ స్వరూపమని వివిధ స్వామి మాలలు ధరించిన మాలధారులకు అన్నదానం(సద్ది) చేయడం పుణ్యఫలమని సత్రశాల గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ గురుస్వామి బొద్దూరి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మల్లికార్జునస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు వెల్లటూరి నాగేశ్వరశర్మ, జిగురు చంద్రశేఖర్ శర్మ నేతృత్వంలో అయప్ప ఆలయంలో పూజా కార్యక్రమాలను, హోమాలను నిర్వహించారు. అయ్యప్ప సేవాసమితి మండపంలో స్వాములకు బద్దూరి కార్తీక్ వేదాంరెడ్డి, దేవరశెట్టి దుష్యంత్, బద్దూరి బ్రహ్మానందరెడ్డి అన్నదానం(సద్ది) నిర్వహించారు. 18 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా 51 రోజుల పాటు ఈ అన్నదానం చేపడుతున్నట్లు వారు తెలిపారు.

ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ

గురజాల : అందరికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయివీరారెడ్డి అన్నారు. నగర పంచాయతీలోని సచివాలయం-1లో మంగళవారం ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మరికొన్ని వ్యాధులు ఈ పథకం కిందకు వచ్చే విధంగా శ్రీకారం చూట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, చల్లా కాశీబాబు, షేక్ నాగులుమీరా, తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

పిడుగురాళ్ల: పట్టణంలోని ఆదర్శ కాలనీలో పేదలకు చింతలపూడి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. కాలనీలో పేదలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు, పల్నాడు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా పథకాల పండగ

లంకెలకూరపాడులో గడప గడపకు మన ప్రభుత్వం



లంకెలకూరపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుక్‌లెట్‌ను అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా..లేదా అని తెలుసుకున్నారు. పథకాలకు అర్హత ఉంటే చాలు మీ ఇంటికే వలంటీర్లు వచ్చి సాయం చేస్తారన్నారు. మీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే మీ ముందుకు వచ్చామని, ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల మధ్యకు వెళ్లే ధైర్యం లేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో కుటుంబానికి అందిన సాయం వివరిస్తూ ముద్రించిన బుక్‌లెట్‌ను అందించి రానున్న ఎన్నికల్లో మరలా ఆశీర్వదించాలని కోరారు. మొదటి రోజు 250 గృహాలను సందర్శించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మోర్తాల వెంకట రమణారెడ్డి, ఎంపీటీసీ మలిరెడ్డి అనూష, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, సచివాలయ జేసీఎస్ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, కిక్కురు రామిరెడ్డి, ప్రభాకర రెడ్డి, మాజీ సర్పంచ్ యర్రం అంజిరెడ్డి, శిరిగిరి గోపాలరావు, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు సాయిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనతో సాంకేతిక నైపుణ్యం



ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఎంఈవోలు శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు



విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో శివబాబు



మాదల జెడ్పీ హైస్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో ఒంగోలు రాజు



వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు



వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులు



నకరికల్లులో ప్రదర్శనలో విద్యార్థులు

సత్తెనపల్లి: విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుందని ఎంఈవో-1 ఏ శ్రీనివాసరావు, ఎంఈవో-2 ఏ రాఘవేంద్రరావులు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శింప చేయాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎం.సత్యవతి మాట్లాడారు. వ్యక్తిగత, జట్టు, టీచర్ అను మూడు కేటగిరీలలో ప్రదర్శనలు జరిగాయి. మండలంలోని పాఠశాలల నుంచి 8,9,10 తరగతుల విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కేటగిరీ నుంచి ఒక ప్రదర్శనను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయి ప్రదర్శన ఈ నెల 22న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరుగుతుందన్నారు. వ్యక్తిగత విభాగంలో ఆరోగ్య పరిశుభ్రతలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన సీహెచ్ కోమలి, జట్టు విభాగంలో పాములను పసిగట్టే పరికరం బృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బీవీ తేజ, సీహెచ్ యజ్ఞశ్రీ, ఉపాధ్యాయ భాగంలో మినీ సైన్స్ కిట్టును ధూళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజేతలుగా నిలిచారు. నుగాలి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు సహాయ సహకారాలు అందించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, ఉపాధ్యాయులకు డివిజనల్ సైన్స్ అధికారి, మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సమన్వయకర్త తాళ్లూరి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

సైన్సుతోనే అభివృద్ధి సాధ్యం

అమరావతి: శాస్త్ర సాంకేతిక పరి/జ్ఞానమే మానవాళి మనుగడకు, అభివృద్ధికి మూలమని మండల విద్యాశాఖాధికారి సీహెచ్ శివబాబు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీరామ కృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన-2023ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదికాలం నుంచి నేటి వరకు ప్రపంచం అన్నిరంగాలలో ముందడుగు వేసిందంటే దానికి కారణం శాస్త్ర సాంకేతిక పరి/జ్ఞానమే అన్నారు. ఎందరో గొప్ప శాస్త్రవేత్తలు తమ మేధస్సును ఉపయోగించి సైన్సులో ఎన్నో కొత్త కొత్త విషయాలను ఆవిష్కరించారని వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు సైన్సుపట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర అధ్యయనంపై ఆసక్తి పెంచుకోవాలి

మాదల(ముప్పాళ్ళ): విద్యార్థులు శాస్త్ర అధ్యయనంపై ఆసక్తి పెంచుకోవాలని ఎంఈవో ఒంగోలు రాజు చెప్పారు. మండలంలోని మాదల జెడ్పీ పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం జరిగింది. కార్యక్రమాన్ని ఎంఈవో ప్రారంభించి మాట్లాడారు. నిరంతర పరిశీలన, ప్రశ్నించే తత్వం అనేక సమస్యలకు సమాధానం ఇస్తుందన్నారు. ఈ లక్షణాలు అలవర్చుకుంటే శాస్త్రవేత్తలుగా రాణించవచ్చన్నారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. వ్యక్తిగత విభాగంలో నార్నెపాడుకు చెందిన షేక్ నాగసుభాని, ముప్పాళ్ళ జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎస్.శశిధర్‌రెడ్డి ఎంపికయ్యారు. గ్రూపు విభాగంలో మాదల జెడ్పీ పాఠశాలకు చెందిన పి.లాలరామ్, దిలీప్‌కుమార్, కె.ప్రవీణ్, జి.సుష్మంత్‌లు, ఉపాధ్యాయుల కేటగిరీలో బొల్లవరం జెడ్పీ పాఠశాలకు చెందిన ఎల్.వెంకటేశ్వర్లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 22వ తేదీన నరసరావుపేటలో జరిగే పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అమరా జగన్మోహనరావు, మాజీ ఉప సర్పంచ్ సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో వైజ్ఞానిక ప్రదర్శన

పెదకూరపాడు: పెదకూరపాడులోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీల్లో గారపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థిని ప్రియాంక వ్యక్తిగత ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచింది. టీం ప్రదర్శనలో 75త్యాళ్ళూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు హేయంత్, ధనుష్, టీచర్స్ వ్యక్తిగత విభాగంలో ఆర్.మురళిధర్‌రావు ప్రథమస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పెదకూరపాడు జెడ్పీ పాఠశాల హెచ్ఎం రమణరావు మట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌తో విద్యార్థులకు శాస్త్రీయ అభిరుచి పెరుగుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రోసూరులో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

క్రోసూరు: మండల కేంద్రమైన క్రోసూరులోని ఏపీ మోడల్‌స్కూల్‌లో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమాన్ని ఎంఈవోలు ఏకుల ప్రసాదరావు, ఎం.గణేష్, పాఠశాల ప్రిన్స్‌పాల్ సుజన్‌లు ప్రారంభించారు. ఈ ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారు ఈనెల 22న జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనల్లో పాల్గొంటారని ప్రాఠశాల ప్రిన్స్‌పాల్ తెలిపారు. జిల్లా స్థాయి ప్రదర్శనలకు కె.చంద్రిక, జెడ్పీపాఠశాల, దొడ్లేరు, జి.నందిని, ఏపీఎంఎస్, క్రోసూరు, ప్రతిపాటి మోహన్, జెడ్పీపాఠశాల, క్రోసూరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వై/జ్ఞానిక ప్రదర్శన

నకరికల్లు: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వై/జ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన పోటీలో పలు పాఠశాలల విద్యార్థులు తమ ప్రయోగాలు ప్రదర్శించారు. వ్యక్తిగత విభాగం, గ్రూపు విభాగం, టీచర్స్ సహకార విభాగాలలో మొత్తం 43 బృందాల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రయోగాలు ప్రదర్శించారు. సదస్సును తిలకించిన న్యాయనిర్ణేతలు మండల స్థాయి విజేతలను ప్రకటించారు. వ్యక్తిగత విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, కండ్లకుంట, గ్రూపు విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నకరికల్లు, టీచర్స్ సహకారం విభాగంలో ప్రథమ బహుమతి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల కండ్లకుంట, ద్వితీయ బహుమతి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చల్లగుండ్ల, తృతీయ బహుమతి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నకరికల్లు సాధించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కె.నగేష్ మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు.

ప్రజారోగ్యమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన




న్యూచిట్యాలలో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు, డీఎంహెచ్‌వో రవి

– ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

బెల్లంకొండ: రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని న్యూచిట్యాల గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో నూతనంగా రూపొందించిన ఆరోగ్య శ్రీ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యానికి మహానేత వైఎస్సార్ భరోసా కల్పించే దిశగా మొదటి ఆలోచన చేశారని తెలిపారు. వైఎస్సార్ ఆలోచనలలో ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మంది పేదల ఆరోగ్య జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందని అన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరుగార్చి పేదవారికి వైద్యం అందని ద్రాక్షగా చేశాయన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టగానే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షలకు పెంచారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ రూ.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు పెంచి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామగ్రామాన హెల్త్ సెంటర్లు, పీహెచ్‌సీల ఆధునీకరణ, ప్రతి మండలంలో నూతన పీహెచ్‌సీల మంజూరు, జిల్లాలో మెడికల్ కాలేజీల ఏర్పాటు వంటి సంచలన నిర్ణయాలను ముఖ్యమంత్రి తీసుకున్నారని తెలిపారు. పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.రవి మాట్లాడుతూ రూ.5 లక్షల పరిధి ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ఒకేసారిగా రూ.25 లక్షలకు పెంచి పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి నిరూపించుకున్నారన్నారు. పలువురు లబ్ధిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ బాణావతు నరసింహానాయక్, ఎంపీటీసీ భుక్యా నరసింహానాయక్, ఎంపీడీవో వెంకటరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి కోటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లైమ్‌సిటీలో పొగమంచు



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల ఎప్పుడు సున్నపు పరిశ్రమతో లైమ్ సిటీగా పేరు ఉండేది. కానీ నేడు పొంగమంచుతో పిడుగురాళ్ల పట్టణం దర్శనమిస్తుంది. ఉదయం సమయంలో 11 అయినా సరే చలి పంజా వదలకపోవటంతో రైల్వే స్టేషన్, బస్టాండ్ వద్ద ప్రయాణికులు, ప్రజలు అల్లాడిపోతున్నారు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

విజయపురిసౌత్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల మండలంలోని నాగులవరం గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేసిన గులాబీ, బంతి పూల తోటలను, మిర్చి పంటను ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎకరం పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. వ్యవసాయం చేసేందుకు అవసరమైన సేవలన్నీ అన్నదాత ఇంటి ముందుకే వస్తున్నాయన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం సరఫరా చేస్తుండటంతో అన్నదాతలు ఆనందంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ, ఏవో లక్ష్మారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్ రెడ్డి (చిన్నా) మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఐనబోయిన శ్రీనివాసరావు, వీఏ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గంలో టీడీపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొమ్మవరపు మరియదాసుతో పాటు వారి అనుచరులు, అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కంభంపాటి రాంబాబు వారి అనుచరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందిచారన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సందేశం ఇస్తున్న రెవ మధు, తదితరులు



చంద్రాజుపాలెం పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలలో డీఎంహెచ్‌వో, సిబ్బంది

సత్తెనపల్లి: పట్టణంలోని 8వ వార్డు క్రిస్టియన్ పేటలో సెంటినరి తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలో రెవ టి.మధు, సంఘ కాపరి రెవ డేనియల్ బాబు, రెవ టి.నతానియేల్ చర్చి సభ్యులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బలిజపల్లి సురేష్ కుమార్, కాకి జాలయ్య, గుజ్జర్లపూడి రూబేను, కోట దేవరాజు, జొన్నలగడ్డ హుస్సేన్, గుజ్జలపూడి సాగర్, చింతపల్లి అజయ్‌కుమార్, గుజ్జర్లపూడి దినకర బాబు, గుజ్జలపూడి ఏసోబు, గంధం మోజెస్, సంఘ స్త్రీలు సమాజం, సండే స్కూల్ వారు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్..

ముప్పాళ్ళ: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ జి.చంద్రశేఖర్ జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గీతాంజలి పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.భవానిశంకర్, ఎంపీడీవో పీ పుట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, పీహెచ్‌సీ వైద్యులు పీ రమాదేవి, జయకృష్ణ, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

బెల్లంకొండ: లోకానికి శాంతి, ప్రేమ మార్గాలను ప్రబోధించిన ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధాకారి బి.రవి తెలిపారు. మంగళవారం మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి వారిని ప్రేమించి, ఆదరించినప్పుడే సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.కె.వి.కోటేశ్వరరావు, డా.అమృతధర్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్లు మరింత సేవా దృక్పథంతో పని చేయాలి


- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- నియోజకవర్గంలోని వలంటీర్లతో సమావేశం



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన నాయకులు

సత్తెనపల్లి: ఏ రాష్ట్రంలోనూ ఎవ్వరూ చేయని విధంగా ప్రతి పథకం, ప్రతి పని పేదల కోసమే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేస్తున్నారని, వలంటీర్లు మరింత సేవా దృక్పథంతో పని చేసి వాటిని ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని వలంటీర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు వలంటీర్ వ్యవస్థను చిన్నచూపు చూస్తూ అవహేళనగా మాట్లాడారని, అదే వలంటీర్ వ్యవస్థతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడ గడ లాడించిన కోవిడ్‌ను సైతం అధిగమించారన్నారు. ఈ నెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్కువ మంది రక్తదానంలో భాగస్వాములయ్యేలా వలంటీర్లు చూడాలన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఏటా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 3 నుంచి చేపట్టే ఈ బృహత్తర కార్యక్రమంలో వలంటీర్లు అందరూ భాగస్వాములై ఎక్కువ మంది మహిళలు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకొని ముగ్గుల పోటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. సమావేశంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్‌లు మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, సత్తెనపల్లి ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, నక్కా శ్రీను, వేపూరి శ్రీనివాసరావు, భవనం రాఘవరెడ్డి, రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, బండి మల్లికార్జునరెడ్డి, పార్టీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో తొట్టిని పరిశీలిస్తున్న జిల్లా అధికారి, సిబ్బంది

రాజుపాలెం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని లోతట్టు ప్రాంతాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జిల్లా శాఖాధికారి రవీంద్ర రత్నాకర్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మంగళవారం ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లో జరిగే రక్త పరీక్షలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో పర్యటించి మురికి నీరు నిల్వ ఉన్న తొట్టెలను, గుంటలను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాప్తిచెంది మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాధులు సంభవిస్తాయని, ప్రతీ ఒక్కరు దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆయన వెంట హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు, హెల్త్ అసిస్టెంట్ హుస్సేన్, భరత్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి

పిడుగురాళ్ల: చీటీపాట నగదు అడిగినందుకు మహిళపై భార్యభర్తలు దాడి చేసిన ఘటన పట్టణంలోని లెనిన్‌నగర్‌లో జరిగిందని పట్టణ సీఐ పీపీ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. జూలకల్లు గ్రామానికి చెందిన షేక్ బాజీబీ పిడుగురాళ్ళ పట్టణంలోని లెనిన్‌నగర్‌కు చెందిన మున్నీ వద్ద లక్ష రూపాయల చీటీపాట వేసింది. అయితే బాజీబీ ఆగస్టు నెలలో పాట పాడుకుంది. రూ.లక్షకుగాను రూ.63 వేలు చీటీ నిర్వాహకురాలు మున్నీ ఇవ్వాల్సి ఉంది. ఆ నగదు ఇవ్వాలని నవంబర్ 29న అడిగేందుకు వెళ్లటంతో నిర్వాహకురాలు మున్నీ, అతని భర్త ఫరీదులు కలిసి బాజీబీపై దాడి చేసి గాయపరిచారని స్పందనలో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా విచారణ నిర్వహించి కేసు నమోదు చేయటం జరిగిందని సీఐ తెలిపారు. పట్టణ ఎస్ఐ కృష్ణారావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.